ఆరోగ్యం మరియు మానవ సేవల విభాగం

# డెవలప్మెంటల్ డిజబిలిటీస్ DD మాఫీ డివిజన్: సర్వీస్ సారాంశం

2024

NEBRASKA
Good Life. Great Mission.

# స్వతంత్ర జీవనం

*క్రింద పేర్కొన్న సర్వీస్ నిర్వచనం మరియు పరిమితులలో అన్నీ వివరాలు మరియు ఆవశ్యకతలు చేర్చబడవు. సర్వీస్ ప్రమాణాలు, పరిమితులు, ప్రొవైడర్ రకాలు మరియు అర్హతలు మరియు రీయింబర్స్మెంట్ సమాచారం కోసం తగిన మెడిక్ఎయిడ్ HCBS DD మాఫీని చూడండి.*

## మాఫీ లభ్యత

కాంప్రెహెన్సివ్ డెవెలప్మెంటల్ డిజబిలిటీస్ (CDD) మాఫీ
డెవెలప్మెంటల్ డిజబిలిటీస్ అడల్ట్ డే (DDAD) మాఫీ
ఫ్యామిలీ సపోర్ట్ మాఫీ (FSW)

## NFOCUS సర్వీస్ కోడ్‌లు

**ఇండిపెండెంట్ లివింగ్ - ఏజెన్సీ లేదా ఇండిపెండెంట్** 2639

## సర్వీస్ నిర్వచనం

ఇండిపెండెంట్ లివింగ్ అనేది ఒక నివాసయోగ్యమైన, అప్పుడప్పుడు అందించే సర్వీస్, ఇది పాల్గొనేవారు స్వతంత్రంగా జీవించడానికి మరియు కమ్యూనిటీలో కలిసిపోవడానికి సంబంధించిన నైపుణ్యాలను నేర్పిస్తుంది. ఇండిపెండెంట్ లివింగ్ సాధారణంగా పాల్గొనేవారి ప్రైవేట్ కుటుంబ గృహంలో అందించబడుతుంది.

## ప్రధాన నియమాలు

A. పాల్గొనేవారు తమ అవసరాల ఆధారంగా ప్రతి సర్వీసును ఎంచుకోవాలి.

1. సర్వీసులు స్వతంత్రతను మరియు కమ్యూనిటీలో కలిసిపోవడాన్ని మెరుగుపరచాలి; మరియు
2. ఎంచుకున్న మాఫీ సర్వీసులు మరియు వాటిని అందించే వారి గురించి పాల్గొనేవారి వ్యక్తిగత సపోర్ట్ ప్లాన్ (ISP)లో డాక్యుమెంట్ చేయాలి.

B. ఇండిపెండెంట్ లివింగ్‌లో రోజువారి జీవనం వంటి కార్యకలాపాలు ఉంటాయి, అయితే వీటికే పరిమితం కావు:

1. వ్యక్తిగత పరిశుభ్రత;
2. లాండ్రీ మరియు ఇంటి పనులు;
3. భోజనం తయారీ;
4. కమ్యూనిటీలో కార్యకలాపాలు; మరియు
5. సామాజిక మరియు విరామ నైపుణ్యాలు.

C. ఈ సర్వీసులో కొంత భాగాన్ని వర్చువల్‌గా కూడా అందించవచ్చు, ఇందులో ఈ క్రింది వాటితో సహా, అయితే వీటికే పరిమితం కాకుండా ఉంటాయి:

1. వర్చల్ క్యూయింగ్ మరియు వర్చువల్‌గా అందించగలిగే ఇతర మద్ధతులతో పాల్గొనేవారి అవసరాలను తప్పక తీర్చాలి;
2. బేసిక్ మరియు ఇంటర్మీడియెట్ ఫండింగ్ టైర్‌లో పాల్గొనేవారికి అందుబాటులో ఉంటాయి;
3. ప్రతివారం అందించే ఇండిపెండెంట్ లివింగ్‌లో ఎక్కువ భాగాన్ని వ్యక్తిగతంగా అందించాలి; మరియు
4. వారానికి అందించే 70-గంటల మొత్తంలో వర్చువల్ మద్ధతులు 10 గంటలకు పైగా మించరాదు.

D. ఇండిపెండెంట్ లివింగ్ ఒక హాబిలిటేటివ్ సర్వీస్ మరియు ఇందులో హాబిలిటేషన్ కార్యక్రమాలు చేర్చబడాలి. వ్యక్తిగత హాబిలిటేషన్ కార్యక్రమాలను తప్పక నిర్వహించాలి, మరియు సర్వీసును అందించే ప్రతిసారి డేటాను రికార్డ్ చేయాలి.

E. ఇండిపెండెంట్ లివింగ్‌లో ఈ క్రింది పరిమితులు ఉంటాయి:

1. ఇండిపెండెంట్ లివింగ్ అనేది రోజులో 24 గంటలు నిరంతర మద్ధతు అవసరం లేని పాల్గొనే వ్యక్తికి అప్పుడప్పుడూ అందించే హాబిలిటేటివ్ సర్వీస్.
2. పాల్గొనే వ్యక్తి నిద్రిస్తున్నప్పుడు ఇండిపెండెంట్ లివింగ్‌ను అందించరాదు.
3. ఇండిపెండెంట్ లివింగ్ 19 లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న పాల్గొనేవారికి మాత్రమే లభిస్తుంది.
4. ఇండిపెండెంట్ లివింగ్ సాధారణంగా పాల్గొనేవారి ప్రైవేట్ కుటుంబ గృహంలో అందించబడుతుంది.
5. ఇండిపెండెంట్ లివింగ్‌ను ఏజెన్సీ ప్రొవైడర్ సొంతమైన లేదా అద్దెకు తీసుకున్న, నడిపిస్తున్న, లేదా నియంత్రిస్తున్న ఇంటిలో అందించలేరు.
6. ఇండిపెండెంట్ లివింగ్‌ను ఒకే సమయంలో ముగ్గురు వరకు పాల్గొనేవారికి అందించవచ్చు. ఈ సర్వీసులో ముగ్గురి కంటే ఎక్కువ మంది ఉన్న గ్రూపులను అనుమతించరు.
7. ఇండిపెండెంట్ లివింగ్‌ను అందుకుంటున్న పాల్గొనేవారు ఈ క్రిందివి అందుకోలేరు:

   a. బిహేవియరల్ ఇన్-హోమ్ హాబిలిటేషన్;
   b. మెడికల్ ఇన్-హోమ్ హాబిలిటేషన్;
   c. రెసిడెన్షియల్ హాబిలిటేషన్ - కంటిన్యుయస్ హోమ్;
   d. రెసిడెన్షియల్ హాబిలిటేషన్ - హోస్ట్ హోమ్;
   e. రెసిడెన్షియల్ హాబిలిటేషన్ - షేర్డ్ లివింగ్;
   f. తాత్కాలిక సంరక్షణ;
   g. సపోర్టెడ్ ఫ్యామిలీ లివింగ్; లేదా
   h. థెరప్యూటిక్ రెసిడెన్షియల్ హాబిలిటేషన్.

8. ఇండిపెండెంట్ లివింగ్‌ను అందుకునే పాల్గొనేవారు సర్వీస్ అందుకునే సమయంలో డబ్బు సంపాదించలేరు.
9. ఇండిపెండెంట్ లివింగ్‌లో ఈ క్రింది వాటితో సహా పబ్లిక్ ఎడ్యుకేషన్ ద్వారా లభించే ఏదైనా సర్వీస్ లేదా సర్వీసులో భాగంగా ఉండదు:

   a. ఆఫ్టర్-స్కూల్ పర్యవేక్షణ మరియు ఎండాకాలం విరామాలు, షెడ్యూల్ చేసిన స్కూల్ సెలవులు, మరియు టీచర్ ఇన్-సర్వీసు వంటి స్కూల్ సెషన్ లేని సమయాల్లో పగటిపూట సర్వీసులతో సహా స్థానిక స్కూల్ డిస్ట్రిక్ట్ కార్యక్రమాలు;
   b. ఎంచుకున్న స్కూల్ (పబ్లిక్, ప్రైవేట్, లేదా హోమ్)తో సంబంధం లేకుండా పాల్గొనే వారి కోసం స్థానిక స్కూల్ డిస్ట్రిక్ట్ ఏర్పాటు చేసిన స్కూల్ గంటలలో; మరియు
   c. అందించే లేదా లభించే విద్యా సర్వీసుల గంటలు, వారానికి 35 గంటల డే సర్వీసుల మొత్తంలో చేర్చబడతాయి.

10. ఇండిపెండెంట్ లివింగ్ మెడిక్ఎయిడ్ ద్వారా అందించే ఇతర సమాన సర్వీసుతో ఓవర్‌ల్యాప్, భర్తీ, లేదా డూప్లికేట్ కాకూడదు.
11. ఇండిపెండెంట్ లివింగ్‌కు వారానికి ఈ పరిమితి ఉంటుంది:

   a. CDD మాఫీ కోసం 70 గంటలు;
   b. DDAD మాఫీ కోసం 25 గంటలు; మరియు
   c. FSW కోసం 70 గంటలు;
   d. సోమవారం ఉదయం 12:00 నుండి ఆదివారం రాత్రి 11:59 వరకు ఒక వారంగా నిర్వచించబడుతుంది.

## ప్రొవైడర్ ఆవశ్యకతలు

*క్రింద పేర్కొన్న సమాచారంలో ప్రొవైడర్‌ల ఆవశ్యకతలు అన్నీ చేర్చబడలేదు. ఈ నిర్దిష్ట DD సర్వీస్‌ల ప్రొవైడర్‌ల గురించి సాధారణ సమాచారం కోసం ఉద్దేశించబడింది.*

A. మాఫీ సర్వీసుల ప్రొవైడర్‌లు అందరూ:

1. మెడిక్ఎయిడ్ ప్రొవైడర్ అయ్యి ఉండాలి;
2. నెబ్రాస్కా అడ్మినిస్ట్రేటివ్ కోడ్ మరియు నెబ్రాస్కా స్టేట్ చట్టాలకు వర్తించే అన్నీ శీర్షికలకు అనుగుణంగా ఉండాలి;

3. మెడిక్ఎయిడ్ విభాగం మరియు దీర్ఘ-కాల సంరక్షణ సర్వీస్ ప్రొవైడర్ ఒప్పందంలో వివరించిన ప్రమాణాలను పాటించాలి;
4. అభ్యర్థించినప్పుడు DHHS శిక్షణలను పూర్తి చేయాలి; మరియు
5. యూనివర్సల్ జాగ్రత్తలను తీసుకోవాలి.

B. ఇండిపెండెంట్ లివింగ్‌ను DD ఏజెన్సీ ప్రొవైడర్ లేదా స్వతంత్ర ప్రొవైడర్ అందించవచ్చు.

1. DD ఏజెన్సీ ప్రొవైడర్ అనేది DD సర్వీసులను అందించడానికి మెడిక్ఎయిడ్ ప్రొవైడర్‌గా నమోదు చేసుకున్న మరియు DHHS ద్వారా ధృవీకరణ పొందిన కంపెనీ మరియు ఇది ఈ క్రింది బాధ్యతలను కలిగి ఉంటుంది:

    a. పాల్గొనేవారితో కలిసి పని చేసే ఉద్యోగులను నియమించడం మరియు పర్యవేక్షించడం;
    b. అర్హతలు, అనుభవం మరియు ప్రదర్శించిన సామర్థ్యాల ఆధారంగా సిబ్బందిని నియమించడం;
    c. అవసరమైన సంరక్షణ స్థాయిని అందించడానికి సిబ్బందికి అర్హత ఉండేలా శిక్షణను అందించడాన్ని నిర్ధారించాలి;
    d. శిక్షణ ప్రణాళికలు DHHSకు అందుబాటులో ఉంచడానికి అంగీకరించాలి;
    e. సర్వీసుల తగినంత లభ్యత మరియు నాణ్యతను నిర్ధారించాలి; మరియు
    f. ఇతర అడ్మినిస్ట్రేటివ్ విధులు.

2. DD స్వతంత్ర ప్రొవైడర్ మెడిక్ఎయిడ్ ప్రొవైడర్‌గా నమోదు చేసుకున్న వెండర్ లేదా వ్యక్తి అయ్యి ఉండాలి మరియు పాల్గొనేవారిచే నియమించబడాలి.

    a. తమ ప్రొవైడర్‌ను నియమించుకునే మరియు పర్యవేక్షించే బాధ్యత పాల్గొనేవారిది.

C. ఇండిపెండెంట్ లివింగ్ స్వీయ-నిర్దేశం కావచ్చు.

D. పాల్గొనేవారి సంరక్షకుడు లేదా ఇతర చట్టబద్ధంగా బాధ్యత ఉన్న వ్యక్తి కాని, ఇతర ఆవశ్యకతలను అన్నిటినీ అందుకునే ఒక పాల్గొనేవారి బంధువు ఇండిపెండెంట్ లివింగ్‌ను అందించవచ్చు.

E. ఇండిపెండెంట్ లివింగ్‌లో ఆపరేషనల్ ఎలక్ట్రానిక్ విజిట్ వెరిఫికేషన్ (EVV) సిస్టమ్ అవసరం, ఇది సర్వీస్ అపాయింట్మెంట్ల చెక్ఇన్ మరియు చెక్అవుట్‌లను ఎలక్ట్రానిక్‌గా అనుమతిస్తుంది. ఇండిపెండెంట్ లివింగ్ ప్రొవైడర్‌లకు EVV సిస్టమ్ కోసం కంప్యూటర్ నైపుణ్యాలు మరియు సాంకేతికతకు ప్రాప్యత అవసరం.

## రేట్లు

A. ఇండిపెండెంట్ లివింగ్‌ను పాల్గొనేవారి వార్షిక స్వతంత్ర బడ్జెట్ మొత్తం నుండి కొనుగోలు చేయాలి.

B. ఇండిపెండెంట్ లివింగ్ గంటల ప్రకారంగా రీయింబర్స్ చేయబడుతుంది.

C. రేట్లు సర్వీసును అందుకుంటున్న వ్యక్తుల సంఖ్య పై ఆధారపడతాయి:

1. ఒక వ్యక్తి (ఒక పాల్గొనే వ్యక్తి);
2. ఇద్దరు ఉన్న సమూహం; మరియు
3. ముగ్గురు ఉన్న సమూహం.

D. రవాణా ఖర్చు:

1. ఇండిపెండెంట్ లివింగ్ అందించే సమయంలో రేటులో ఇది చేర్చబడుతుంది;
2. ఇండిపెండెంట్ లివింగ్ ప్రారంభమయ్యే చోటుకు వెళ్ళడానికి అయ్యే రవాణా ఖర్చు రేటులో చేర్చబడదు; మరియు
3. ఇండిపెండెంట్ లివింగ్ ముగిసే చోట నుండి తిరిగి వెళ్ళడానికి అయ్యే రవాణా ఖర్చు రేటులో చేర్చబడదు.

E. DD రేట్లు DD ప్రొవైడర్ వెబ్‌పేజీపై జాబితా చేయబడతాయి.

1. ఒక సమయంలో కేవలం ఒక ఫీజు షెడ్యూల్ మాత్రమే అమలులో ఉంటుంది.
2. ప్రతి షెడ్యూల్‌కు ప్రారంభ తేదీ ఉంటుంది; ఫీజు షెడ్యూల్ ఇకపై చెల్లుబాటు కానప్పుడు ముగింపు తేదీ జోడించబడుతుంది.